క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపనలో మండలి చైర్మన్ పూజలు



పూజలు చేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలో శనివారం నిర్వహించిన పద్మావతి అలివేలు మంగ లక్ష్మీసమేత వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి కుందూరు జనారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బాలునాయక్‌లు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నిర్మలా మణిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

టెయిల్‌పాండ్ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు

అడవిదేవులపల్లి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ–ఆంధ్ర సరిహద్దు అయిన టెయిల్‌పాండ్ వద్ద ఎన్నిక సరిహద్దు అయినా టెయిల్‌పాండ్ వద్ద ఎన్నికల కోడ్‌లో భాగంగా శనివారం రాత్రి చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. అదే విధంగా పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు, విలువైన వస్తువులు రవాణ కాకుండా ఉండేందుకు చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టెయిల్ పాండ్ వద్ద ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.

రాజకీయ కోణంలోనే పంచాయతీ కార్యదర్శి బదిలీ



దామరచర్లలో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిని రాజకీయ కోణంలో బదిలీ చేశారని ఆరోపిస్తూ శనివారం దామరచర్ల మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులు అద్దంకి– నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్ధి కోసం దళితుడైన గ్రామ కార్యదర్శిని బదిలీ చేయడం తగదన్నారు. మరోసారి ఇలాంటివి పునరావృతమైతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మచ్చ ఏడుకొండలుమాదిగ, ఆకారపు గోపాల్, కొమ్ము దాసు, సందాల శంభయ్య మాదిగ, గద్దల సైదులు, గద్దల సత్యం, కోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : ఈవిటీజింగ్, సోషల్ మీడియాపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్ఐ కోటేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని సెయింట్ మేరీ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈవిటీజింగ్, సోషల్‌మీడియాపై అవగాహన పెంచుకుని సమాజంలో ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బిక్షం, మారయ్య. షరీఫ్, వసి, తబిత, రాజేశ్వరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

డిండి : మండల పరిధిలోని దాపరి నెమలిపూర్‌లో ఈనెల 12వ తేదీన ప్రారంభమైన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా స్వామి వారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మాధవరెడ్డి, నరసింహారావు, బాలయ్య, సిద్ధయ్య, శ్రీను పాల్గొన్నారు.

ముమ్మరంగా బీటీ రోడ్డు పనులు

- నర్సింహుల గూడెం -ముప్పారం మధ్య నిలిచిన పనులు తిరిగ ప్రారంభం
- తీరనున్న వాహనదారుల కష్టాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

నిడమనూరు : మండలంలోని నర్సింహులగూడెం -ముప్పారం బీటీ రోడ్డు పనులకు మోక్షం లభించింది. దశాబ్ద కాలంగా బీటీ రోడ్డు దెబ్బతిని ప్రయాణానికి అనువుగా లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎన్నికల అనంతరం రోడ్డు పనులను ముమ్మరం చేశాడు. ఉన్న రోడ్డును పూర్తిగా తీసివేసి తిరిగి మళ్లీ బీటీ రోడ్డును వేస్తున్నారు. రోడ్డు వెంట చెట్లను తొలగించి, గుంతల మయంగా మారిన రోడ్డును మట్టి పోసి లెవల్ చేస్తున్నారు.

ఎర్రబెల్లి–ముప్పారం వరకు బీటీ

ముప్పారం–ఎర్రబెల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయి. నర్సింహులగూడెం నుంచి మాదారం వరకు బీటీ రోడ్డుకు రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. లక్ష్మీపురం



నర్సింహులగూడెం వద్ద జరుగుతున్న రోడ్డు లెవల్ పనులు



నిడమనూరు మండలం ముప్పారం వద్ద కొత్తగా వేసిన బీటీ రోడ్డు

నుంచి నర్సింహులగూడెం మధ్యలో రోడ్డు లెవల్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. లెవల్ చేయడం కాగానే బీటీ రోడ్డు వేయనున్నారు. దీంతో దీర్ఘకాలంగా ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం లభించనుంది. ముప్పారం, ఊట్కూర్, సోమోరిగూడెం, నందికొండవారిగూడెం, ఎర్రబెల్లి గ్రామాల వారికి రోడ్డు సౌకర్యం ఏర్పడనున్నది. రోడ్డు పనులు పూర్తయితే నిలిచిన ఆర్టీసీ బస్సు సౌకర్యం సైతం పునరుద్ధరించేందుకు వీలవుతుంది. గ్రామాలకు రవాణా, ప్రయాణ సమస్యలను తీరనున్నాయి. ఇటు మండల కేంద్రానికి, అటు నల్లగొండకు ప్రయాణం సౌకర్యవంతంగా మారనున్నది.

తీవ్ర అవస్థలు పడ్డాం



“ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యకు పరిస్కారం లభించనుంది. గుంతలమయంగా మారిన రోడ్డు వల్ల దశాబ్దం పాటు నానా అవస్థలు పడ్డాం. బీటీ రోడ్డు పూర్తి అయితే వాహనదారులకు ప్రయాణ సౌకర్యం సులువు అవుతుంది.

– లక్ష్మీనారాయణ, ముప్పారం

లోక్ అదాలత్ తీర్పే అంతిమం

మిర్యాలగూడ టౌన్ : లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పే అంతిమమని, ఈ తీర్పుపై అప్పీల్ అనేది ఉండదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. శనివారం ఐదో అదనపు న్యాయమూర్తి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి బి. సుజయ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎస్ సుమబాల, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అపూర్వ రవళి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో ఆయా కోర్టుల్లో 663 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, జాతీయ లోక్ అదాలత్ సభ్యులు మోదాల మల్లేష్, బి. జ్యోతి, ఎస్ఆర్‌కె ప్రభాకర్, జెయిని సుష్మిత, ఎం. కుమార్‌రెడ్డి, డి. మట్టయ్య, కె. రామకృష్ణ, కె. శ్రీనివాస్, కొంక వెంకన్న, గంగాభవానిలతో పాటు సీఐలు వీరబాబు, నాగార్జున, సుధాకర్‌లతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ఎస్ఐలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు

614 కేసులు పరిష్కారం

నిడమనూరు : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 614 కేసులను పరిష్కరించారు. పరిష్కరించిన వాటిలో 120 రాజీపడిన, నేరం ఒప్పుకున్న కేసులు, 173 పీటీ కేసులు, 321 కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ కార్యదర్శి ఉన్నం చినవీరయ్య, నాయవాదులు బొల్ల ఎనివాస్‌యాదవ్, వెంకన్న, నాగరాజు, హాలియా సీఐ జనార్దన్, నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు, త్రిపురారం, తిరుమలగిరి ఎస్ఐలు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని పెండ్లిపాకల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషక ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఆకు కూరలు, పప్పు దినుసులు తీసుకోవాలని, సూచించారు. రక్త హీనత నివారణకు ఐరన్‌తో కూడిన పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలపై అవగాహన

డిండి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల్లోని విద్యార్థులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక విలువలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, రాగి జావాలో ఉండే విటమిన్‌లతో కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రాధా

ఆహార పద్ధతులపై అవగాహన

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం చిరుధాన్యాల అధారిత వంటకాలు, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి అన్నారు. శనివారం పట్టణంలోని ముత్తిరెడ్డికుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కవిత, నాగమణి, అంజలిదేవి, ఝాన్సీ, పద్మ, సరిత, శ్రీదేవి, రోహనాబేగం, రషీద్, షాహిన్, యాదమ్మ తదితరులు పా ల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ బదిలీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నాయబ్ తహసీల్దార్ రఘు హాలియా తహసీల్దార్ కార్యాలయానికి శనివారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హాలియా నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న చిన రామకృష్ణారెడ్డి మిర్యాలగూడకు వచ్చారు. అదే విధంగా మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న శ్యాంకుమార్ అడవిదేవులపల్లి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో అడవిదేవులపల్లి ఆర్ఐగా పని చేస్తున్న రామకృష్ణ బదిలీపై వచ్చారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలను సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీసాయి టెక్నో స్కూల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులను తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కందాల శ్రీనివాస్‌చారి తదితరులున్నారు.

రంజాన్ మాస క్యాలెండర్ ఆవిష్కరణ

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రంజాన్ మాస క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏంఏ సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి, నాయకులు సైదులు, సాయి, సిద్దు, చాంద్‌పాష, మున్నా,. సాల్మన్‌ఖాన్, సీరాజ్ ఉన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టి మున్సిపల్ కాంప్లెక్స్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసి కేసీఆర్‌ను తమ దారిలోకి తెచ్చుకునేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో బీజేపీకి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, హాతీరాం, బాలాజీనాయక్, వీరకోటిరెడ్డి, షోయబ్ ఉన్నారు.

రాజకీయ కక్షతోనే కవిత అరెస్ట్

దేవరకొండ : లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే కవితను అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. కవిత అరెస్ట్‌కు నిరసనగా శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రధాన రహదారిపై చేపట్టిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. యావత్ తెలంగాణ సమాజం కవితకు అండగా నిలుస్తుందన్నారు. కవితను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తారోకో



మిర్యాలగూడ : నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాయకులు

చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో కొద్దిసేపు తోపులాట చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, వెలుగూరి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, రమావత్ దస్రునాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, జనార్ధన్ రావు, అంజిరెడ్డి, పరమేష్, రాములు పాల్గొన్నారు.

ఈడీని తన జేబు సంస్థలా వాడుతున్న మోదీ

హాలియా : ప్రధాని నరేంద్రమోదీ ఈడీని తన సొంత జేబు సంస్థలా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుండని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రికార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆ పార్టీ శ్రేణులు శనివారం పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను



హాలియా : ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్, బీఆర్ఎస్ నేతలు



దేవరకొండ : రాస్తారోకోలో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, నాయకులు

దహనం చేశారు. అదే విధంగా జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు దోరేపల్లి వెంకటేశ్వర్లు, ఆంజాద్ ఖాన్, రావులపాటి యల్లయ్య, బండి రమేష్ స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వరు నాగయ్య, సత్యపాల్, పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చీడపీడలపై అవగాహన ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

త్రిపురారం : పంటల సాగులో వచ్చే చీడపీడలపై ఎరువుల దుకాణాల డీలర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం త్రిపురారం మండలంలోని కృషి విజ్ఞాన కేందం కంపాసాగర్‌లో ఆత్మ సౌజన్యంతో జిల్లాలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల డీలర్లకు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ ప్రోగాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస రావు వాతావరణంలో వచ్చే మార్పులు, చీడపీడలను వివరించారు. కార్యక్రమంలో సేద్యపు విభాగం శాస్త్రవేత్త చంద్రశేఖర్, సస్యరక్షణ శాస్త్రవేత్త రాములమ్మ, విస్తరణ శాస్త్రవేత్త పల్లవి, రిటైర్డ్ ఏడీఏ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

త్రిపురాంలోని పలు ఎరువుల దుకాణాలను డీఏఓ శ్రవణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులను తప్పనిసరిగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు సూచించిన మందులనే విక్రయించాలన్నారు. ఆయన వెంటే ఏఓ పార్వతి చౌహాన్ పలువురు డీలర్లు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మిర్యాలగూడ : డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. నూతనంగా ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో డివిజన్‌లోని ఆయా శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలందరికీ అందేలా చూడాలని, వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా సమస్యను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.

కార్పొరేషన్‌తో రెడ్డి సామాజిక వర్గానికి మేలు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రెడ్డి సామాజిక వర్గంలోని పేదలకు మేలు జరుగుతుందని మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనుముల మధుసూధన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానికరెడ్డి సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాప చెన్నారెడ్డి, గార్లపాటి శ్రీరామ్‌రెడ్డి, నామిరెడ్డి రమేష్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి,



సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, ఎస్. వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

మేరు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం మేరు కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఆ సంఘం నాయకులు అన్నారు. శనివారం దేవరకొండ మేరు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బాలునాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి కార్పొరేషన్ ఏర్పాటు కోసం పోరాడుతున్నా. గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటును ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల గణేష్, దోమకొండ హరిప్రసాద్, అరవింద్, తాడూరి



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మేరు సంఘం నాయకులు

శ్రీను, తాళ్ల సురేష్, పానుగంటి శ్రీకాంత్, దోమకొండ చంద్రమౌళీ, పాండు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలి

హాలియా : కళాశాల నుంచే విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నల్లగొండ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినర్ డాక్టర్ పి మద్దిలేటి అన్నారు. జాతీయ సేవా సమితి(ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాంలో భాగంగా శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చేపట్టిన శ్రమదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు జలసంరక్షణ కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. మొక్క ల పెంపకంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో శ్రమదానం చేశారు. హాలియా డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఫరంగి రవికుమార్ అధ్యతన నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్ రాజు, కౌన్సిలర్ యడవెల్లి అనుపమానరేందర్‌రెడ్డి, సైదులు, పాఠశాల హెచ్ఎం సంతీతరావు, అధ్యాపక, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపేటలో శ్రమదానం చేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని బి అన్నారం, కొత్తగూడెం సడబ్‌స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మండలంలోని ఆయా సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో రూరల్ ఏఈ అమర్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జప్తివీరప్పగూడెం, దిరావత్ తండా, బల్లునాయక్‌తండా, నాణ్యతండా, బుడ్డితండా, అన్నారం, గద్దగూడుతండా, కేజేఆర్ కాలనీ, గోనే తండా, దుదియా తండా, కొత్తూరు గ్రామాలతో పాటు కొత్తగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తగూడెం, కిష్టాపురం, గూడూరు, లక్ష్మీపురం, రుద్రారం, కాలువగట్టు తండా, హాతీయగాని తండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులు సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు.

మిర్యాలగూడ : దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు దామరచర్ల విద్యుత్ ఏఈ అబ్దుల్ హబీబ్ శనివారం తెలిపారు. సాంకేతిక పనుల సమస్యల పరిష్కార నిమిత్తం మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

దేవరకొండ : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 41రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీలా భిక్షమయ్య, మంచికంటి పద్మ, లకుమారపు మల్లయ్య, అర్ధం రమేష్, నీల సంజీవ్‌కుమార్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, నీల రవికుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



శిల్పాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని శిల్పాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా తమ విధులు నిర్వర్తించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ తరి రాములు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కష్టపడి చదివి నిజజీవితంలో కూడా అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సైదయ్య, ఉపాధ్యాయులు శివప్రసాద్, సైదులు, శిరీష, కల్పన, వసంత పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని శ్రీనేతాజీ హైస్కూల్‌లో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి శ్రీనువాస్, హెచ్ఎం బీమ్లా, ఉపాధ్యాయులు నూరి, అలివేలు, సునిత, జబీన్, కళ్యాణి, శిరీష, వెంకన్న తదితరులున్నారు.



మిర్యాలగూడ టౌన్ : శ్రీనేతాజీ హైస్కూల్‌లో..